# అడ్డుతగిలే స్వేచ్ఛ

## బొమ్మిరెడ్డి

ఇది యీనాటి విషయం కాదు. అంటే, మా నాయనమ్మ పెళ్ళినాటి దనుకోబోయేరు. అదీకాదు. ఓ నాలుగేళ్ళనాటి విషయం. అప్పటికి నేనూ ఓ విద్యార్థినే. పల్లెటూరినుండి బి. ఏ. ఆనర్సు పూర్తిచేయడానికి పట్టణంవచ్చిన విద్యార్థిని. అప్పటికీ యిప్పటికీ పట్నంలో అద్దె యిల్లు సంపాయించేవాడు, కొత్త చిత్రం విడుదలయిన రోజున టికెట్టు సంపాయించేవాడూ, ఘటికుడే అనిపించుకుంటున్నారు. పట్టణంలో అద్దెకు ఓ కొంప సంపాయించాలంటే యెన్నో క్రెడెన్షియల్సు వుండాలి. మొట్టమొదట అతను సంసారిఅయి వుండాలి. ఒకరిద్దరు పిల్లలుంటే అది ఎక్స్ట్రా క్వాలిఫికేషను అవుతుంది. దానికితోడు ముసలాళ్ళెవరయినావుంటే ప్రిఫరెన్సు దొరుకుతుంది. ఇలాంటి నియమాలను యింటి యజమానులెందుకు పెడతారో అందలి మంచి చెడ్డలేమిటో నేను విప్పిచెప్ప నవసరంలేదు. ఇంతకూ నావాదం యేమంటే పెళ్ళాం పిల్లలతో కాపురంచేసేవారు అందరూ బుద్ధిమంతులు కారు. అలాగే బ్రహ్మచారులుగా వుండేవారందరూ లుచ్చారు కారు. అసలు విద్యార్థులను, బ్రహ్మచారులను - అంటే పెళ్ళయినా కాకపోయినా ప్రస్తుతానికి వంటరిగా జీవితం గడిపే యువకులను - (ఇప్పుడు 'బ్రహ్మచారి'అన్న పదం యెక్కువగా యీ అర్థంతోనే వాడబడుతున్నదని నాభావం) - చెడుగా భావించటం పొరపాటంటాను. అందులో ముఖ్యంగా తలలు నెరసినవారు కాలేజివిద్యార్థులంటే ఎందుకో యెగిరిపడతారు. కాలేజీ స్టూడెంటనగానే వాడికి "పోకిరీగాడు"అన్న లేబిల్ తగిలించి వదలిపెడతారు. నేనెవరి పైకీ దండయాత్రను బయలుదేరటంలేదు. కేవలం మాటవరసను చెప్పకొస్తున్నాను.

పట్టణం వచ్చిరావడంతో మూడునెల్లు మాకుటుంబంతో సన్నిహితసంబంధంవున్న ఓ పెద్దమనిషి యింటిలో మకాం వేశాను. హోటల్లోవుంటూ చదువుకోడం కానిపని. ఇక హాస్టలులో వుండాలి. అప్పటికీ ఇప్పటికీ హాస్టళ్ళవిషయంలో నా అభిప్రాయం వేరు. నా కెందుకో హాస్టళ్ళలో వుంటే వచ్చే లాభం, మంచికంటే, చెడుగూ, నష్టమే అధికంగానే వుంటుం దనిపిస్తుంది. అయినా అదేదో తేల్చుకోడానికి నేను హాస్టలు జీవితంగడపలేదు. ఇప్పటికీ నాఅనుమానం అభిప్రాయం అలాగే వుంది. మూడు నెల్లు ఆ పెద్దమనిషియింటిలోవుండి పట్టణ పరిస్థితులనూ, ఆయన సహచర్యంతో పట్టణంలో యేయే విషయాలలో జాగ్రత్తగా వుండాలో, యేయే ప్రదేశాలలో యేవిధంగా మెలగాలో, యేయే అవసరాలకి యెక్కడికెళ్ళాలో యిత్యాదివిషయాలను గ్రహించుకున్నాను. ఇక అధికంగా ఆయనయింటిలో వుంటూ ఆతన్ని టాక్సు చేయదల్చుకోలేదు. 'ఏదయినా' ఓగది అద్దెకిప్పించమని చెప్పాను.

అతడిస్నేహితుడియింటిలో ఖాళీవుంటే వెళ్ళాంచూడ్డానికి. వుండేవాడిని నేనొక్కడినే కాబట్టి ఆ చిన్న గది, దానినంటుకొనే వున్న అంతకంటే చిన్నదయినవంటయిల్లూ నాకు మస్తు మస్తు. ఇంటి అద్దె పదిహేనయినా చప్పున వొప్పుకున్నాను. అప్పటికప్పుడే పర్సుతీసి ఓ ఎర్రకాగితమూ, పచ్చకాగితమూ జతచేసి యిచ్చాను అడ్వాన్సుగా. గదితాళం చెవి నాచేతి కొచ్చింది.

మరునాడు నా బస అద్దెయింటికి మార్చడానికి సిద్ధమై కూర్చున్నాను. ఇంతలో యింటి యజమాని ఆత్రంగా వచ్చాడు. వచ్చిన సంగతి బయటపెట్టాడు. పక్కింటి వాటాదారు నా విషయంలో అభ్యంతరం చెప్పాడు. భార్యాపిల్లలతో కాపురం చేస్తున్న అతనికి పక్కగా నాలాంటి వంటరిగాడు, అందులో విద్యార్థి - బ్రహ్మచారి - వుండటం క్షేమమూ, శ్రేయస్కరమూ కాదట. నే నతనియింటి పక్కన వుండటం అతనికి సుతారమూ యిష్టంలేదు. అలా గేదయినా జరిగితే తాను తప్పనిసరిగా యిల్లు మార్చవలసి వస్తుందని గట్టిగా మరిమరీ చెప్పాడట. ఇంతకూ నన్ను సుందరరావుగారు సిఫారసుచేశారు గనుక 'నీ కేవాటా యివ్వడానికి వీలులేదబ్బాయ్' అని గట్టిగా చెప్పలేకపోతున్నాడు. నాకు వళ్ళు మండుకొచ్చింది.

"మీరా గదిని అద్దెకివ్వడానికే అలా వుంచారనుకుంటాను" అన్నాను కోపంగా.

'అవును' అని వొప్పుకుంటున్నట్లు తలాడించాడు.

ఆ వొక్క గదిలో యిద్దరు ముగ్గురు పిల్లలు గలవాడి విషయ మటుంచి కనీసం భార్యాభర్త లిద్దరయినా కాపురం చేయగలరా అని అడుగుదామనుకొన్నాను. కాని అంతలోకే "అలా వుంటున్నవారు యెందరు లేరు" అని అత డివ్వగల జవాబు కొరడా దెబ్బలా స్ఫురించింది. ప్లేటు మార్చి అన్నాను" చూడండి అంత యిరుకుగదిలో హోటల్లో కుడిచి అరుగుపైన ముడుచుకునే నాలాంటివా డెవడైనా వుండగలడేమో కాని వంటా గింటా పెట్టుకొనే పెళ్ళాం పిల్లలు కలవా డెవడూ వుండలేడు. స్నానానికయినా వంటింటిలో వున్న ఆ చిన్న మోరీతప్ప వేరు ఏర్పాటు లేదాయె. ఆడాళ్ళెలా వుంటారండీ! మొగాళ్ళంటే ఏ పంపు కిందో, బావిదగ్గరో చేయగలరనుకోండి. పోనీ అదలా వుంచి యిన్ని అభ్యంతరాలు చెప్పే ఆ పెద్దమనిషే దాన్ని కూడా తన వాటాలో కలుపుకోమంటే యే పేచీ లేదుగా! ఆ మూసిన తలుపే నా అడ్డం. దాన్ని తెరిస్తే తీరిపోతుంది. పాపం రెండు గదుల్లో సతమత మౌతున్నట్టుంది." అని.

ఇంతలో సుందరరావుగారు కల్పించుకొని నా బుద్ధి గుణవిశేషాలగురించి అరగంట చెప్పాడు. చివరికి స్నేహితుడన్న చనువుతో "ఏంటయ్యా నా మాటకైనా విలువ లేదా, మావా డెంత బుద్ధిమంతుడు కొంచెం యింట్లో యిద్దరు ఆడపిల్లలున్నా, మూడు నెల్లనుంచి వుంచుకుంటున్నా ననుకొంటావ్" అన్నారు.

నాతోటి కిరాయిదారు నా విషయంలో అభ్యంతరం తెలియచేశాడని తెలిసిన నాటి నుండీ అతనంటే నా మనస్సులో జుగుప్స బయలుదేరింది. చీటికి మాటికి అతనితో పేచీపడి యేడిపించాలనుకున్నాను. అయితే

నా ప్రవర్తన విషయంలో యిల్లుగల్లాయనకు హామీగా వున్న సుందర్రావుగారి మాట దక్కించే బాధ్యత నాపైవుంది కనుక అలా చేయలేకపోయాను.

కాని గిరిధరరావుమీది నాకసి యెలా తీర్చుకోవాలా అన్న ఆలోచనమాత్రం మానలేదు. ఆయన నన్ను ఓవిచిత్రమైన జంతువునుచూచినట్లు అనుమానంతో భయంతో చూస్తూవుంటాడు.

నేనంటే ఆయనకు యెలాగూ గిట్టదాయెను. నేను ఆయనపొరుగున వుండడం కంటకప్రాయంగా వుందాయె. ఇక నన్ను సాధించడం మొదలెట్టాడు. నాకు భావి దగ్గిరవుండేపనల్లా పొద్దున ఓ పదినిమిషాల వరకే. అదీ స్నానంకోసం. నేను స్నానానికి బయలుదేరే వేళకు అతడేదో పని కల్పించుక కూర్చుంటా డక్కడ. భావిచుట్టూ యింటిలో వున్న బిందెలూ, బాల్చిలు తెచ్చి పెడతాడు. పదినిమషాల కో చేద తీస్తాడు. లేదా, వున్న యిద్దరిపిల్లల్ని అక్కడ కూర్చోబెట్టి స్నానం చేయిస్తూవుంటాడు. ఎలాగయితే నేమి నన్ను తొమ్మిదింటివరకూ నూతిదగ్గరకు రానివ్వకుండా వుంచేందుకు చేయవలసిన ప్రయత్నాలన్నీ చేస్తాడు. తొమ్మిదింటికల్లా నేను బస్సు చిక్కించుకోవాలని అతనికి బాగా తెలుసు.


ఒకటిరెండుసార్లు చొరవ చేసుకొని నూతి దగ్గరనుండి తప్పుకోమని అడిగాను.

అప్పటినుండి ఓ కొత్త పంథా అనుసరించాడు. బావిదగ్గర మూర్పుతీసుకవచ్చాడు. అతనికి బదులు ఆయన శ్రీమతిజీ అక్కడ వుండేది. భావిచుట్టూ అంటు గిన్నెలుంచి తోమడం మొదలెట్టేది. సరిగ్గా అక్కడే కూర్చుని అంట్లు తోముకుంటే అరగంటలో అవుతుంది. కాని అలా చేస్తేనా! గిన్నెలు భావిదగ్గిర, అమ్మగారు వంటింటిలో. పది నిమిషాల కోసారి వచ్చి అవసర మున్న పాత్రను రుద్ది కడుక్కొని తీసుకెళుతుంది. అపశంగా అంట్లుతోమడం పదింటివరకూ సాగుతుంది.

అందువల్ల స్నానమయినా చేయకండా కాలేజీకి పోవలసి వచ్చేది.

ఎలాగో సర్దుకుపోతున్నాను. అయినా యింటి యజమానితో ఆయనగారు నావిషయంలో నిష్ఠూరంగా మాట్లాడడం నేను సహించలేక పోయాను. నా యింటిముందు వూడ్చి వార్చకపోతే ఆయన దేమి మునిగిందో నాకర్థం కాలేదు. వాకిలి ముందు ముగ్గు లేదట. గడపలకు పసుపు కుంకుమలు లేవట. ఇంటిముందు కళా: లేదట. ఆ దరిద్రం ఆయనకు చుట్టుకుంటుందట. ఏంచేయను? నేను బజారులో చీపురు పుచ్చుకొని ఎలా వూడ్చేది?? అయినా సర్దుకు పోవాలిగా! నెలకో రూపాయిన్నరయిచ్చి ఆ పని పని మనిషిచేత చేయించ సాగాను. అయినా యేదో కొత్తరకం నేరం నాపై మోపడం జరుగుతూంది. కాని నేనుమాత్రం యెదురు తిరగకుండా సరిపెట్టుక పోతున్నాను.

గిరిధరరావు నన్నెంత సాధించినా ఓపిక

## మా పాఠకులకు మరొక కొత్త ఆకర్షణ

# ఆంధ్రపత్రిక

### సచిత్ర వారపత్రిక

## విక్టర్ హ్యూగో

## ప్రసిద్ధ నవల అనువాదం

ఫ్రెంచి నవలా రచయిత విక్టర్ హ్యూగో నవలల్లో ప్రసిద్ధమైన "హంచ్ బాక్ ఆఫ్ నాటర్ డామ్" (Hunchback of Notre Dame) నవల ఆంధ్రానువాదం 21-10-53 నుంచి మా వారపత్రికలో సీరియల్ గా ప్రచురింపబడనున్నదని తెలుపుటకు సంతసిస్తున్నాము. మా సీరియల్స్ అన్నిటినీ పాఠకులు ఆదరించినట్లే ఈ కొత్త సీరియల్ ను కూడా ఆదరించగలరని విశ్వసిస్తున్నాము.

—సంపాదకుడు.


పట్టాను ఎంతగా రాపాడినా సహించాను. కాని యీ పక్క విషయంలో నన్ను నేను తమాయించుకోలేకపోయాను. పగలు యింటిలో వుండను కాబట్టి వాళ్లింటిలో యెంత గోల జరిగినా నాకు పట్టదు. పోనీ వున్నా నాకు పట్టింపులేదు. కాని రాత్రిళ్లు పన్నెండింటివరకూ పక్కింటిలో గోలగా వుంటే యిక నా చదువు ఎలా సాగుతుంది?...

గిరిధరరావుకి రేడియో వొకటి వుంది. దానికి తోడు గ్రామఫోను. ఆ రేడియో గ్రామఫోనులు రెండూ విధివిరామం లేకుండా వొకట తప్పితే వొకటి రాత్రింబగళ్ళు మోగుతూనే వుంటాయి. రాత్రి తొమ్మిదింటికి రేడియో పలకడం మొదలెడుతుంది. బల్లముందు పుస్తకంతో కూర్చున్న నేను వార్తలయినా వినవచ్చునని వెనక్కి కుర్చీలో జేరబడితే నా చదువుమాని ఖాళీగా. కాని రేడియో అంతటితో ఆగదు.

ప్రపంచంలో వున్న భాషలన్నింటిలో దాన్ని వాగిస్తాడు. మనకు తెలియని భాషలో సంగీతమో, నాటకమో వినిపిస్తూ వుంటే దానివల్ల వచ్చే ఆనందం యేమిటో గాని, నాకుమాత్రం చికాకెత్తేది. ఇక మద్రాసు నుంచో, హైద్రాబాదు నుంచో తెనుగు సంగీతం వినిపిస్తూవుంటే కొంత వినబుద్ధవేసేది. అయినా చదువు పాడవుతుంది కదా అన్న దిగులు.

ఈ విధంగా రోజూ గడుస్తూ వుంటే యెలా ఓపిగ్గా వుండగలం. పక్కయింటిలో కాపురముంటూ పక్కవారి స్థితిగతులను ఆలోచించకుండా యిలా భావ్యమేనా! రాత్రి పది దాటింతరువాత యితరులకు భంగంకలిగించే విధంగా ప్రవర్తించకూడదు అన్న విషయం ఎప్పుడో చదివిన పౌరశాస్త్రంలో ఓమూల నున్నట్టు జ్ఞాపకం. రాత్రిళ్ళు రేడియో వగయిరాలను గోలగా పెటకూడదు అన్న నిషేధంకూడా వున్నట్లు జ్ఞాపకం. అయితే వాటి నెందరు పాటిస్తారు. పక్కవారి అవస్థలను యెందరు గుర్తిస్తారు.?

సరే పక్కింటి కాపురస్తుడు ఆ రేడియోతోనే సరిపెట్టుకొని వుంటే బావుండును. పొద్దస్తమానం రేడియో వినివిని విసుగెత్తుతుందేమో యిక గ్రామఫోను లగాయిస్తారు. ఆ రికార్డులు కొత్తవయినా కావు. బి. సీ. నాటివిలా వున్నాయి. అయినా యిప్పటి సంగీత పోకడలకూ, పాతకాలపు సంగీత నడకలకూ వున్న తారతమ్యం - దానివల్ల ప్రజాభిరుచి యెలా మారుతుందో అన్న విషయమైనా తెలుసుకోడానికి వినవచ్చునంటే - ఆ రికార్డులు అసలు వినడానికి కర్ణకఠోరంగా వుంటాయి.

ఆ రికార్డులు పాతవని చెప్పాను గా. వాటిని ఆ రోజుల్లో కొన్నవే. వాటిని వాయించి వాయించి పూర్తిగా అరగదీశారు. కొన్ని దెబ్బతిని పెళుసులు లేచినవి. కొన్ని ఏ కారణం చేతనలో అష్టవక్రాలుగా మారాయి. అందువల్ల.

"పూలలో పూ కస్ కస్ కసాకస్ తో కటాకట్ చినపూసరి గరాగర" అని వినిపిస్తూ వుంటుంది. "పూలలో పూలలో తెలుగు తోటను పూచిన పూలలో" అన్న పాట. ఇక యేలా వినడం చెప్పండి. నేనయితే వాటి నన్నింటినీ కుప్పగా పేర్చి వాటిపైన ఓ బండ వుంచి "పీడ నివర్తి" అనుకొనేవాడిని. ఇక ఆ గ్రామఫోనయినా ఒక నియమంతో తిరిగేటట్టులేదు. అందువల్ల రికార్డు ఒకొక్కప్పుడు తొందరగా, యింకొకప్పుడు మెల్లిగా తిరుగుతూ వుంటుంది. అందువల్ల వచ్చే ఆనందం నాకు బోధపడలేదు. బహుశా వాళ్లు ఎప్పుడు ఆనందంగా వుంటారేమో? అందువల్ల రోజు కొకసారయినా కొంత విచారించి యేడవకపోతే వాళ్ళ కానందంలోని మజా తగ్గుతుందని గ్రామఫోను పెట్టుకుంటూ రనుకునేవాడిని.

ఒకటి రెండుసార్లు గిరిధరరావుగారిక్కి యీ విషయంలో గట్టిగా చెబుదామనుకున్నా. ఇతరుల విషయాలకు తన స్వాతంత్ర్యం అడ్డురాకూడదు అని నొక్కి చెప్పాలని అతని వాకిలి వరకూ వెళ్ళి తిరిగి వచ్చాను. నిషేధంవల్ల వుల్లంఘన, ప్రతిఘటనలో పట్టింపూ, అడ్డు పెట్టడంలో యెదురు తిరగడం వుంటాయని మనమందరం యెరిగిన సత్యమే. అందువల్ల అతనితో చెప్పినా లాభం వుండదు. నా స్థితిని చూచి సానుభూతి చూపడు. పైపెచ్చు నా కార్యాలకు భంగం కలిగించే విధానాలను యెక్కువ మోతాదులకు పెంచవచ్చును. అందువల్ల పరిస్థితి యిందటకన్నా అధ్వాన్నముగా మారగలదు కాని చక్కపడదు.

ఈ విషయాన్ని సుందర్రావుగారితో చెప్పి చూచాను. నా అభిప్రాయాన్నే

ఆయన బయటపెడుతూ "లాభం వుండదు. ఎలాగో సర్దుకపోవాలి అంతకూ ఆయనతో వేగలేకపోతే నా యింటిలో వచ్చివుండరాదూ" అన్నారు.

"నా యింటిలో తాగి తందనా లాడుతారు. అడిగేవాడెవడంట? పొద్దస్తమానం ఆఫీసులో చచ్చి చెడి యింటికొచ్చి ఆ మాత్రం ఆనందంగా గడపకూడదా! ఆయనగారి పనుల కర్ణకఠోరపు గోల నాయింటిలో జరుగుతూవుంటే చెవుల్లో దూది దోపుకోమనండి. రేడియో కొనుక్కున్న దెందుకండీ, విని ఆనందించడానికి కాదూ. సంగీతానికి చెవియొగ్గలేని వ్యక్తిని యేమాత్రం నమ్మకూడదని షేక్స్పియర్ మహాకవి వతినే అనలేదు." అంటున్నాడు గిరిధరరావు ఇల్లుగల్లాయనతో నాకు వినిపించేలాగు.

"నీ స్వాతంత్ర్యాన్ని ఆనందాన్ని అరికట్టమని యెవరూ అనటంలేదు మహాశయా? కాని వాటిని యితరులకు అసౌకర్యం కలిగే స్థాయికి పెంచకండి అని మాత్రమే నా బాబూ" అని అరవాలనుకున్నాను. కాని ముగ్గురు పెద్దమనిషి రాయబారం నడుపుతున్నప్పుడు అలా చేయటం సభ్యత కాదని వూరుకున్నా.

ఇంటి యజమాని మాటలను కూడా లెక్క చేయలేదతను.

నా స్థితి అలాగేవుంది. చదువు మూలపడ్డది. ఏవిధంగా యీ యాతన్ని తొలగించుకోవడమా అని ఆలోచిస్తున్నా దివారాత్రాలు.

ప్రతి ఆది శనివారాలు పక్కింటిలో తెల్లవారేంతవరకూ గోలగా వుంటుంది. ఆ రెండురోజులు, అతనూ అతనితోటి వుద్యోగస్తులూ కూడి విందు చేస్తూ వుంటారు. త్రాగుతూ వుంటారు. గాన పార్టీలు. ఇవతలవాడికి నిద్దుర లేదు. చదువు ఆలోచనా సాగదు. యమకూపంలో పడ్డవాడిలా బాధపడాల్సిందే.

వాళ్ళ చర్చలు అంతూ పంతూ లేకుండా సాగుతూ వుంటాయి. జాతీయ అంతర్జాతీయ విషయాల్లో నిపుణులు అయినట్లు చర్చిస్తూవుంటారు. మత, సాంఘిక ఆర్థిక విషయాలలో వాదించుకొంటారు. ఉద్రేకంతో పొంగిపోయే గొంతుకతో వాళ్ళంత గట్టిగా చర్చించుకొంటూ వుంటే యివతలివాడికి చిరాకనిపిస్తుంది. కాని యీ ప్రత్యేక సంఘటనలో యేమీ తెలియని మొద్దబ్బాయి అయినా నేనే అలా వుండలేకపోతాను. వాళ్ళు చర్చించే విషయంలో యేమాత్రం ప్రవేశమున్నవాడూ వాళ్ళను హర్షించకపోవడం అలా వుంచి చేతిలో తుపాకి వుంటే వాళ్ళను అపశకంగా కాల్చి వేస్తానే అనుకొంటాడు.

మచ్చుకు వొకటి రెండు వాక్యాలు వాళ్ళ ఉపన్యాసాలలోనివి కోట్ చేస్తాను.

"శ్రీమతి సరోజినీదేవి తండ్రి మేజరు నాయుడు నిజాం కాలేజీని స్థాపించాడు." ఇంకా నయం. అఘోరనాథ చట్టోపాధ్యాయ ఆమె భర్త అని సూత్రీకరించిన వాడు కాదు. ప్రస్తుత ప్రపంచచరిత్రలో నే వీరి తెలివి యిలాగుంటే యిక గత చరిత్ర నిర్ణయం యెలా చేస్తారో! మేజరు గోవిందరావు నాయుడు సరోజినీదేవి తండ్రి కాక భర్త అనీ ఆమె తండ్రి అఘోరనాథ చట్టోపాధ్యాయ అని తెలిసినవాడు వీరిని ఏమి చేయాలి? ఈ అవకతవక మాటలను యెలా సహించగలడు. అలాంటివి యింకా ఎన్నో వున్నాయి. వాటిని యిక్కడ పొందుపరచదలచకున్నాను. మించిన అపచారం యింకొకటి వుండదు.

వాళ్ళలో వాళ్ళు మాట్లాడుకొంటే యే గోలా వుండదు. కాని లౌడుస్పీకర్లలా వాగుతూవుంటే వినకుండా యెలా వుండగలను. విన్న తరువాత ఆ విషయంగురించి ఆలోచించకుండా వుండటం అసాధ్యం. ఇంకొక మహాశయుడు సరోజినికి "గీతాంజలి" వ్రాసినందుకు నోబెల్ ప్రైజు లభించింది" అంటాడు. నవ్వాలో యేడ్వాలో తోచదు.

ఆలోచించాను. ఏవిధంగా చేస్తే వీళ్ళు యిలాంటి విషయాలను గొడవగా మాట్లాడటం మానుతారా అని తలపోసాను. ఏం చేస్తే యీ గోల తప్పుతుందా అని మదనపడ్డాను. చివరికి వుపాయం తట్టింది.

పత్రిక వొకదాన్ని తీసి ఎవరో మొదలెట్టాను పెద్దగా. అందువల్ల నా చదువుకు భంగం కలుగుతుందన్న విషయాన్ని వాళ్లు గుర్తించి నెమ్మదిస్తారన్న ఆశతో. ఆశ ఫలించింది. కొంత నెమ్మదించినట్లుంది.

అయిదు నిముషాలు గడిచింది.

"గొడవగా మాట్లాడటం"

రచన: "ముక్కోపి"

(గాన సభలో) ఒకావిడ: ఏమండీ! ఎప్పుడయినా కళ్ళు మూసుకుని పాట విన్నారా? ఎంత బావుంటుందో?

ప్రక్కనావిడ: ఏమోనమ్మా! నాకు తెలిసినంత మట్టుకు నోరు మూసుకుని వినడం చాలా బావుంటుంది.

* * *

కాబోయే మామగారు: ఏమోయి! మా అమ్మాయిని పెళ్ళాడతానంటున్నావు. బాగానే వుంది. కాని ఆమె కోసం నేను నెలకు ఐదువందల రూపాయలు ఖర్చుపెడుతున్నాను. నీకు తెలుసా?

కాబోయే అల్లుడు: తెలియకేమండి. అందులో సగం ఇస్తే చాలు. అదీ నాజీతమూ కలిపి మేము కాలక్షేపం చేస్తాం.

సి. బి. జగన్నాథరావు, కాకినాడ.

"గొడవగా మాట్లాడకూడదు. మనలో చాలామందికి యెంతటి చిన్న విషయమైనా పెద్దగా కేకలు వేసుకుంటూ మాట్లాడే గుణముంటుంది. అదను అలాంటిది వొక చెడు అలవాటే అవుతుంది. ఇద్దరు ఓ విషయంగురించి చర్చించుకొంటున్నా వాదించుకొంటున్నా మూడవవాడికి వినిపించకూడదు. మనలో "కోమటి రహస్యం" అన్న సామెత

జమ్మివారి 'లివర్‌క్యూర్'
పిల్లల్ల లివర్ & స్ప్లీన్ వ్యాధుల చికిత్సకు, నివారణకు
బ్రాంచి ఆఫీసు & వైద్యశాల
తాడంకివారివీధి, బకింగ్‌హాంపేట పోస్టు
విజయవాడ.
పై అడ్రస్సునందు మాడాక్టరు గారిని కలుసుకొని సలహాపొందవచ్చును
జమ్మి వెంకటరమణయ్య & సన్సు, H.O. మదరాసు-4
విజయనగరం బ్రాంచి - ఓరుగంటివారివీధి.


★ అద్భుతగిరి స్వేచ్ఛ

వుంది. కొండమీద వైశ్య దంపతు లేదో రహస్యం మాట్లాడుకొంటూ వుంటే దిగువన వున్న ఓ పెద్దమనిషి పక్కవాడితో "ఆ గోల ఏమిటండీ" అని అడిగాడట. "అచ్చే ఏమీ లేదండీ. అది వాళ్ళ రహస్య సంభాషణ" అన్నాట్ట. మనలో అలా మాట్లాడే వారున్నారు.

ఇంకొక విషయం చెప్తా వినండి. ఇది నేను యింగ్లీషులో చదువుకుంటున్నప్పుడు ప్రత్యక్షంగా చూచిన విషయం. లండన్ వీధుల్లో భారతీయు డొక్కడే పోతూ వుంటే అతని విషయం ఎవరూ పట్టించుకోరు. కాని యిద్దరు కలిసిపోతూన్నప్పుడు మాత్రం ఆ బాటను పోతూన్న యింగ్లీషు వాళ్ళందరూ తమ తమ పనులనే మరిచిపోయి వారిద్దరివేపు యెగాదిగా చూస్తూ వుంటారు. ఆ యిద్దరికి ముందు నూరు గజాల వరకూ, వెనుక వంద గజాలవరకూ వున్న జనం నిలిచి వాళ్లనలా ఆశ్చర్యంతో చూస్తూవుంటే మనకే ఆశ్చర్యమవుతుంది. అలాంటి పరిస్థితుల్లో, ఒకటి రెండుసార్లు, యేదయినా ఆక్సిడెంటు జరిగిందేమోనని అటూ యిటూ చూచి కాదని నిర్ధారణచేసుకొని అలాగే నిలుచునిచూచేవాడిని వెర్రిగా. తరువాత తెలిసింది అందుకుసరిఅయిన కారణమేమిటో. ఇండియన్లు వొకళ్ళతో వకళ్ళు మాట్లాడుకునే తీరు వాళ్ళనలా ఆకర్షించి విభ్రాంతుల్ని చేస్తుందిట. అంటే యింగ్లీషు వాళ్లు గట్టిగా మాట్లాడుకోరు. వారు దానికి అలవాటు పడలేదు. కాబట్టి గట్టిగా మాట్లాడుకొనేవాళ్ళను వారు అంత ఆశ్చర్యంతో చూస్తారు. వాళ్ళు ఒకరి స్వేచ్ఛ యింకొకరి స్వేచ్ఛకు అడ్డు తగలకూడదని నమ్ముతారు. ఆ అలవాటు దక్షిణాది వాళ్ళలో చాలా వుంది. వాళ్లు మాట్లాడుతూ వుంటే డబ్బాలో రాళ్లు వేసి మోగించినట్టే వుంటుంది. వాళ్ళకు దగ్గరలో వుంటున్నందుకు మనకు కూడా యింతో అంతో ఆదోషం ఆపాదించినట్లుంది." అని "గొడవగా మాట్లాడటం" అన్న వ్యాసాన్నెవరో "ముక్కోపి" వ్రాసినట్లూ, దాన్ని నేను చదువుతున్నట్లూ, నేను యింగ్లండు పోయి మాచిరాకపోయినా క్లాసులో గోల చేస్తున్నప్పుడు మా యింగ్లండ్ రిటర్న్డ్ లెక్చరరు చెప్పిన దాన్ని ఆధారం చేసుకొని, పక్కవారి గొడవలను ముంచివేసే కంఠంతో అరిచాను. చదవలేదు. పక్కగదిలో పదినిమిషాలవరకు ఏవో గుసగుసలు వినిపించాయి. నాకర్థం కాలేదు. తరువాత చడీ చప్పుడు కాకుండా యెవరంతట వారు జారుకున్నారు.

మరునాడు బావిదగ్గర ఖాళీగా వుంది.

ఆసాయంత్రం గిరిధరరావు నన్ను టీ ఫలహారాల కాహ్వానించాడు. ★

మలాశయమును క్రమపరచండి— ఉత్సాహంగా ఉండండి

మంచి ఆరోగ్యమే సుఖమును కలిగించును—మంచి ఆరోగ్యముయొక్క రహస్యము ఏమంటే. జీర్ణకోశములో విష మాలిన్యములు చేరకుండుటయే. తళతళ మెరయుచు పొంగే ఈనోస "ఫ్రూట్ సాల్ట్" యొక్క సౌమ్య విరేచన గుణమువల్ల హానికరమగు మాలిన్యములు నిశ్చయముగా తొలగించబడును. ఒక గ్లాసు ఈనోస "ఫ్రూట్ సాల్ట్"ను పుచ్చుకొంటే మీ రక్తమును శుభ్రపరచుటలోను మరియు మీకు పూర్తి ఆరోగ్యము సత్తువ కలిగించుటలోను అది సహకరించును.

ఈనోస్ 'ఫ్రూట్ సాల్ట్'

మిమ్ములను ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉంచును

తాజా గుణము చిరకాలముండుటకుగాను సీసాలలో అమ్మబడును.

"ఈనో" మరియు "ఫ్రూట్ సాల్ట్" అను మాటలు రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కులు




ENO. 8184